జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 5-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 63 పేజీలు: 8 వెల : రూ.7



## కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్ బాధ్యతల స్వీకరణ

**శ్రీకాకుళం, జులై4 (వార్త):** జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అరసవల్లి పండితుల వేదమంత్రోచ్ఛారణ నడుమ ఆయన తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరిం చారు. కలెక్టర్‌కు కార్యాలయం వద్ద యంత్రాంగం ఘనస్వాగతం పలికింది. అరసవెల్లి పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావులు పుష్పగుచ్చాలు అందజేసి కలెక్టర్‌ను ఆయన చాంబర్ వద్దకు తీసుకెళ్లారు. అనంతరం కలెక్టరేట్ లోని పలు సెక్షన్ల హెచ్వోడీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## కె.కొత్తూరులో క్షుద్ర పూజలు

* మూడు నెలల కిందట మండాపురం కాలనీలో పూజలు
* పల్లెల్లో భయభ్రాంతులు

**టెక్కలి, జూలై 4 (వార్త):** ఇటీవల జిల్లాలో క్షుద్రపూజలు కలవరం సృష్టిస్తున్నాయి. టెక్కలి మండలం కె.కొత్తూరు గ్రామానికి చెందిన టంకాల శ్రీరాములు ఇంటి ఆవరణలో బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసినట్లు తెలుస్తోంది. ఇంటి ద్వారం వద్ద నిమ్మకాయలు కుంకుమ తదితర వస్తువులను గురువారం ఉదయం కుటుంబసభ్యుల చూసి ఆందోళన చెందారు. చుట్టుపక్కల వాళ్లకి చెప్పడంతో గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు.. సినిమాలో చూపించే విధంగా నిమ్మకాయలు పుర్రె ఒక మనిషి ఆకారంలో వ్యక్తిని బలి తీసుకునే విధంగా ఈ క్షుద్ర పూజలు చేసినట్లు తెలుస్తోంది. గత మూడు మాసాల కిందట టెక్కలి మండాపురం కాలనీలో కూడా ఇలాంటి సంఘటన వెలుగు చూసింది. అయితే ఇది ఎవరు ఆకతాయిలు చేసిన పని అనుకుని ఎవరూ కూడా దీన్ని సీరియస్ గా తీసుకోలేదు. అయితే ఇప్పుడు అదే తరహాలో ఒక వ్యాపారి ఇంటిముందు ఇలా క్షుద్ర పూజలు చేయడం కలకలం. రేపుతోంది. అప్పుడు కూడా పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేదు. ప్రస్తుతం క్షుద్ర పూజలు పేరిట పల్లెల్లో ఇలాంటి భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యవహారంపై పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఈ సంఘటనపై మాట్లాడేందుకు గ్రామస్థులు ఎవరూ ముందుకురావడం లేదు. అయితే బాధితులు మాత్రం పోలీసులు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# అన్నా.. అచ్చెన్నా.. టెక్కలి ఆసుపత్రిపై దృష్టి పెట్టన్నా..



* జిల్లా ఆసుపత్రిలో అంతులేని నిర్లక్ష్యం
* ఆరుబయట రోగులు పడుకున్న పట్టించుకునే నాధుడే కరువు
* ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న స్కానింగ్ సిబ్బంది
* ప్రసూతి పిల్లల వార్డులో పనిచేయని ఫ్యాన్లు
* ఆసుపత్రిలో మద్యం సీసాలు
* కేంద్ర, రాష్ట్ర మంత్రుల సొంత నియోజకవర్గంలో వైద్య సేవల దుస్థితి



ఆసుపత్రిలో నేలపై ఉన్న రోగి

అన్నా.. అచ్చెన్నా.. టెక్కలి జిల్లా ఆసుపత్రిపై దృష్టి పెట్టన్నా.. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు ఉండేవి. వైద్యులు, సిబ్బంది బాగా పనిచేసేవారు. రోగులకు సరైన చికిత్స అందేది. ఆతర్వాత వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆసుపత్రి స్థితిగతులు మారిపోయాయి. జిల్లా ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందని ద్రాక్షగా మారింది. వైద్యులు, సిబ్బంది ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియదు.. ఇకనైనా జిల్లా ఆసుపత్రికి వచ్చి ఇక్కడి పరిస్థితిని సమీక్షించి.. రోగులకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందేలా చూడాలని టెక్కలి నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని కోరుతున్నారు.

5లో



# వసతి గృహామా.. మురికి కూపమా!

* రోగాల బారిన హాస్టల్ విద్యార్థులు
* అవస్థల నడుమ బాలికల సహవాసం
* విద్యార్థినులకు కొరవడిన రక్షణ
* అధ్వానంగా ఆమదాలవలస బీసీ బాలికల వసతి గృహం
* ఊరికి దూరంగా అద్దె భవనంలో హాస్టల్ నిర్వహణ
* సంక్షేమాధికారులు, సిబ్బందిపై విమర్శలు
* పట్టించుకోని బీసీ వెల్ఫేర్ అధికారులు

**శ్రీకాకుళం, జులై 4 (వార్త):** ఆమదాలవలసలోని బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. డిగ్రీ, జూనియర్ కళాశాలల సమీపంలో ఏర్పాటు చేయాల్సిన వసతి గృహాన్ని పట్టణానికి సుదూరంగా ఎటువంటి రక్షణ లేని ప్రాంతంలో మెట్టక్కివలసలో అద్దె భవనంలో ఈ వసతి గృహాన్ని నిర్వహిస్తున్నారు. ఊరికి దూరంగా ఉండడం హాస్టల్ వార్డెన్స్, సిబ్బందికి వరంగా మారింది. మండల,

... మిగతా 5లో



## గురుకుల విద్యార్థులకు అస్వస్థత

* రెండు రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్న విద్యార్థులు
* రిమ్స్‌లో చికిత్స
* వసతి గృహాన్ని సందర్శించిన డీఎంహెచ్‌వో
* గురుకులంలో ప్రత్యేక వైద్య శిబిరం

5లో

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## విద్యార్థులకు డైరీల పంపిణీ

**మందస, జులై 4 (వార్త):** సొండిపూడి జడ్.పి.హెచ్.ఎస్ లో పనిచేస్తున్న కె.వెంకటరమణ(ఎస్ఏ) హిందీ విద్య చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం, తల్లిదండ్రుల అవగాహన కోసం తన వంతుగా పాఠశాల విద్యార్థులందరికీ డైరీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందరసాల్మన్, ఉపద్యాయులు నగిరి కరుణాకర్, ఎస్. నారాయణరావు, పి.చంద్రశేఖర్, ఆర్ చంటిబాబు, జ్యోత్స్న పాల్గొన్నారు.

# ఏటీఎం కేంద్రాల్లో.. భద్రత డొల్ల

* పని చేయని సీసీ కెమెరాలు
* సెక్యూరిటీ గార్డులను నియమించని బ్యాంకులు
* తరచూ ఏటీఎంలలో చోరీయత్నం







**శ్రీకాకుళం క్రైం, జులై 4 (వార్త):** జిల్లాలోని ఏటీఎం కేంద్రాల్లో బ్యాంకు నిర్వాహకులు భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు. ఏటీఎం కేంద్రాల్లోని ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చాలా వరకూ మూలకు చేరాయి. ఈ కెమెరాలు కేవలం దిష్టిబొమ్మల్లా మారాయి. కేవలం శ్రీకాకుళం నగర పరిధిలోని రద్దీగా ఉన్న ఏటీఎం కేంద్రాల వద్ద మాత్రమే సెక్యూరిటీ గార్డులను ఆయా బ్యాంకుల నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మిగతా చోట్ల అసలు సెక్యూరిటీ గార్డుల ఊసేలేదు. ఇంకొన్ని ఏటీఎం వల్ల నిర్వహణ అంతంత మాత్రంగా ఉండడంతో చెత్తచెత్తగా ఉంటోంది. పలు ఏటీఎం కేంద్రాలు కుక్కలకు నిలయంగా మారింది. భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రంగా ఉండడంతో అగంతకులు ఏటీఎంలలో చోరీకి పాల్పడుతున్నారు.

### ఏటీఎంలో చోరీకియత్నం

**ఎచ్చెర్ల:** ఎచ్చెర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని హజ్జరాం గ్రామంలోని ఇండికాష్ ఏటీఎంలో బుధవారం అర్ధరాత్రి అగంతకులు చోరీకి విఫలయత్నం చేశారు. ఏటీఎం మిషన్‌ను పగులగొట్టినప్పటికీ దానిలో నగదు తీయలేకపోయారు. గురువారం ఉదయం ఖాతాదారులు ఏటీఎంలో నగదు తీసేందుకు వెళ్లగా ఏటీఎం పగులగొట్టివుండడాన్ని గమనించి ఎచ్చెర్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే ఏటీఎంలో లక్షా 20 వేలు నగదు ఉందని, చోరీకి గురికాలేదని ఏటీఎం నిర్వాహకులు చెబుతున్నారు. అలాగే ఏటీఎం పక్కనే ఉన్న సన్‌షైన్ స్కూల్‌లోకి దొంగలు చొరబడ్డరు. బీరువా తాళాలు బద్దలుగొట్టారు. నగదు దొరక్కపోవడంతో పలాయనం చిత్తగించారు. బీరువాలో నగదు లేదని స్కూల్ యాజమాన్యం తెలియజేశారు. హజ్జరాంలో దొంగలు వచ్చారని తెలుసుకున్న గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.



## హైవేపై రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**కంచిలి, జులై4 (వార్త):** కంచిలి మండలం చిన్నకోజిరియా గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కర్నాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు బైక్ రైడింగ్ చేసుకుంటూ ఒరిస్సా రాష్ట్రం ఛత్రపురం వెళ్తుండగా చిన్నకొజీరియా గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. దీంతో కర్నాటక రాష్ట్రానికి చెందిన దిలీప్ కుమార్ (40)తో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని అంబులెన్స్‌లో సోంపేట సామాజిక ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ దిలీప్ కుమార్ మృతి చెందాడు. మరో వ్యక్తి కోలుకుంటున్నాడు. కంచిలి పోలీసులు కేసు నమోదు చేశారు.

## వివాహిత ఆత్మహత్యాయత్నం

**వీరఘట్టం, జులై 4 (వార్త):** మండలంలోని చలివేంద్రి గ్రామానికి చెందిన గొట్టాపు లావణ్య బావిలోకి దూకింది. బావిలో ఒక రాయిని పట్టుకుని వేలాడింది. ఈవిషయమై గ్రామస్థులు కొందరు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ జి.కళాధర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పాలకొండ లోని అగ్నిమాపక శాఖ అధికారి జామి సర్వేశ్వరరావుకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి లావణ్యను బయటకు తీశారు. అనంతరం భర్త గణపతికి అప్పగించారు. కుటుంబ వ్యవహారాల వలనో, ఆర్థిక పరిస్థితుల వలనో లేక మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం కారణం వల్ల లావణ్య బావిలోకి దూకినట్టు తెలుస్తోంది.



## ఆక్రమణలు తొలగిద్దాం రండి

* వైసీపీ నేతలకు తెలుగు తమ్ముళ్ల పిలుపు



**పలాస, జులై 4 (వార్త):** పలాస నియోజకవర్గంలో ఆక్రమణలు తొలగించేందుకు మేం సిద్ధం మాతో పాటు మీరు కూడా రావొచ్చని వైసీపీ నేతలకు తెలుగు తమ్ములు పిలుపునిచ్చారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఏడోవార్డులో పలు ఆక్రమణలను టీడీపీ నేతలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షుడు బడ్డ నాగరాజు మాటాడుతూ 7వ వార్డులో సర్వే నెం 136-1, 50 ఎకరాల విస్తీర్ణంలోని ఉదయసాగరం చెరువును వైసీపీ నాయకులు ఆక్రమించేసి భవనాలు నిర్మించేశారన్నారు. అలాగే పాత జాతీయ రహదారి పక్కన అమర్ డైట్ కళాశాల వద్ద రహదారి ఆక్రమణకు గురైందని, పెసరపాడు గ్రామానికి వెళ్లే మార్గంలో మూడు అంతస్తుల అక్రమ భవన నిర్మాణం జరిగిందని, అదే విదంగా నర్సిపురం రైల్వే ట్రాక్‌కు అనుకొని ఉన్న 15 ఎకరాల బనియబంద చెరువు ఆక్రమణలకు గురయిందన్నారు. ఈ అక్రమణలను గుర్తించి వాటిని ప్రభుత్వం స్వాదీన పరుచుకోవాలని కమిషనర్ కు వినతిపత్రం ద్వారా కోరామన్నారు. మాజీ మంత్రి ఎక్కడ ఆక్రమణలు జరిగాయో చూపిస్తే తామే జెసిబి పట్టుకువచ్చి ఆక్రమణలు తొలగిస్తామని ప్రకటించారని, ఆయన వస్తే తాము ఆక్రమణలను చూపిస్తామన్నారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు నాలుగు గోడలు మధ్య కూర్చొని మాట్లాడడం కాదని ప్రజల్లోకి రావాలన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఆర్.మన్మధరావు. కె.చిన్నారావు తదితరులు ఉన్నారు.

## గ్రామదేవతకు పూజలు

**జలుమూరు, జులై 4 (వార్త):** మర్రివలస గ్రామంలో గ్రామదేవత కోట దుర్గ అమ్మవారికి ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి, సుగుణమ్మ దంపతులు గురువారం ముర్రటాలు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## నరసన్నపేటలో బంద్ సక్సెస్

**నరసన్నపేట/జలుమూరు, జులై 4 (వార్త):** నీట్ పేపర్ లీకేజీ ఘటన పైన సరైన న్యాయవిచారణ జరిపించాలని, కోరుతూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నరసన్నపేటలో గురువారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాంబశివరాజు, సంతోష్‌లు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ ఘటనలో ప్రధాన సూత్రధారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్, సాయి, రాము, రేణుశ్రీ, పుష్ప విద్యార్థులు పాల్గొన్నారు.

## 7 నుంచి జగన్నాథ స్వామి రథయాత్ర

**జలుమూరు, జులై4 (వార్త):** బైరాగిపేట గ్రామంలో కొలువైన జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవాలను ఈనెల 7 నుంచి ప్రారంభమవుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.ప్రభాకర్ రావు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ స్వామివారికి ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో పరిసర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారని అర్చకులు కార్తీక్ దాస్ తెలిపారు.

## తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వర్తింపజేయండి



**మందస, జులై 4 (వార్త):** తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు మాత్రమే వర్తింపజేయాలని ఏపీటీయఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.భీమారావు కోరారు. గురువారం ఏపీటీయఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సమస్యలు సేకరణలో భాగంగా మండలంలోని సొండిపూడి, మూలిపాడు, బీయస్‌పురం, పితాతొలి, సిద్ధిగాం, పింపిడియా, హెూన్నాలి, బెల్లుపటియా, సిరిపురం, పొత్తంగి, కృష్ణాపురం, బూడార్సింగి పాఠశాలలను సందర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీఓ రద్దు చేస్తామన్న హామీని త్వరితగతిన నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డీఈఓ పూల్‌లో ఉన్న పండితుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీని వేగంగా అమలు చేయాలని, అంతవరకూ మధ్యంతర భృతిని ప్రకటించాలని, సీపియస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, అపరిష్కృత ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీటీయఫ్ సీనియర్ నాయకుడు వి.వి.వరప్రసాద్, మండల శాఖ అధ్యక్షుడు యస్.కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు యన్.కరుణాకర్, యన్.ఢిల్లీశ్వరరావు, బి.మురళీ మోహన్, డి.వైకుంఠరావు, డి.మోహనరావు, యస్.ఉదయ కిరణ్, సింహాచలం, యస్.నారాయణ రావు, డి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**కంచిలి, జులై4 (వార్త):** విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడేనని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాదిన రామారావు, సర్పంచ్ బొడ్డు అప్పారావు అన్నారు. గురువారం కంచిలి మండలం బుర్గం, తలతంపర గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల చదువు కోసం ప్రత్యేక దృష్టితో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో చల్ల శాంతారావు, బొడ్డ కిరణ్ కుమార్, మర్రిపాటి పూర్ణ, మద్దిల భాస్కరరావు, దుబ్బ రామయ్య, పవిత్ర నీలంబర్, అభిమన్యు, బద్రి ఢిల్లీరావు, మడ్డు వాసు, బద్రి లోకనాథం, బొడ్డ చిన్నారావు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## స్వామి వివేకానందకి ఘన నివాళి

**కొత్తూరు, జులై4 (వార్త):** కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్వామీ వివేకానందుని వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. స్వామీ వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు ఎద్దు దాసు నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవి కుమార్ వివేకానంద స్వామి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కోడూరు గోవిందరావు, భోగి లక్ష్మీ నారాయణ, ఆదాడ రాజుతో పాటు మిగతా అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కౌలు రైతులతో సదస్సు

**పోలాకి/జలుమూరు, జులై 4 (వార్త):** పోలాకి మండలం మబగాం గ్రామ సచివాలయంలో గురువారం కౌలు రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులను తీసుకోవాలన్నారు. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు అనేక పథకాలు అమలు చేస్తున్నారని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రభారతి, ఏవో చిరంజీవి, డీటీ శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాస్టర్ కిరణ్ కుమార్‌కు సన్మానం



**పలాస, జులై 4 (వార్త):** పలాసకు చెందిన స్థానిక పాస్టర్ చింతకాయల కిరణ్ కుమార్‌కు గురువారం శ్రీకాకుళం జిల్లా క్రైస్తవులు, కాపరులు, పరిచర్యల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. బిషప్ గంజి ఆర్ ఎజ్రా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె అబ్రహం, బిషప్ సూరాడ డేనియల్, బిషప్ రాజ్ కుమార్, బిషప్ యేసు పాదం, న్యాయ సలహాదారులు జిఎంఎస్ అనిల్ రాజు, కేపీడీ ప్రసాద్, పాస్టర్స్ పిలక రమణ, ఋషి, ప్రేమ్ కుమార్, మన్నా జోసెఫ్, థామస్ అంద్రేయ, జనార్దన్, మూర్తి. కాలేబ్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**పలాస, జులై 4 (వార్త):** దేశ వ్యాప్తంగా నీట్, నెట్‌ను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కాశీబుగ్గ ఉన్నత పాఠశాల, పలాస హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల తో పాటు పలు ప్రభుత్వ విద్యాసంస్థలను విద్యార్థి సంఘ నాయకులు బంద్ చేయించారు. అనంతరం పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎన్. దివ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్, నెట్ లను రద్దు చేయాలని నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, జాతీయ స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ )ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విశ్వవిద్యాలయాల్లో భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వ పాఠశాల విలీనాన్ని ఆపాలని జీవో నెంబర్ 84 85 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలాస జూనియర్ కళాశాల నుంచి ఇందిరా గాంధీ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు గుణశేఖర్, రవి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ సంకల్పపై అవగాహన సదస్సు

**ఇచ్ఛాపురం, జులై 4 (వార్త):** స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సంకల్ప అనే 100 రోజుల అవగాహన సదస్సు ను మున్సిపాలిటీ పరిధిలో కస్తూరి భా పాఠశాలలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలు పుట్టినప్పటి నుంచి రక్షణ కల్పించాలని, అందరూ ఆడపిల్లలను చదివించాలని చెప్పారు, బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదన్నారు. గుడ్ టచ్ బాడ్ టచ్‌పై ఆడపిల్లలకు వివరించాల్సివుందన్నారు. విద్యార్థినులు బయటకు చెప్పుకోలేని విషయాలు ఏమైనా ఉంటే స్కూల్లో అమర్చిన సజెషన్ బాక్స్‌లో రాసి వేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ భారతి దివ్య, పీవో నాగరాణి, సూపర్వైజర్ సుజాత, కస్తూరిభా పాఠశాల ప్రిన్సిపాల్ పొన్నాడ శిరీష, నీలపు లక్ష్మి, కొండ శంకర్, నందిగాం కోటి, రెయ్యి సత్యవతి, ఆసి చిరంజీవులు, గిన్ని వెంకట రమణ, సుభాష్ రౌలో, రోకళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### సమసమాజ స్థాపనకు..

# అల్లూరి బాట ఆదర్శనీయం

* ఎస్పీ జీఆర్ రాధిక
* సీతారామరాజు చిత్రపటానికి నివాళి

**శ్రీకాకుళం క్రైం, జులై4 (వార్త):** భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో సమసమాజ స్థాపనకు శ్రీకారం చుట్టిన అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి నేటికీ ఆదర్శప్రాయమని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. తెల్లవారిని గడగడలాడించిన విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. గిరిజనులు, పేదలకు అండగా నిలిచి ప్రాణాలను కోల్పోయి అందరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి జి ప్రేమ్ కాజల్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఏవో సీ.హెచ్ గోపీనాథ్, సిఐలు దేవుళ్లు, శ్రీనివాస్, ఆర్ఐలు సురేష్, నర్సింగరావు,ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## తెల్ల దొరల పాలిట సింహ స్వప్నం అల్లూరి

**కంచిలి, జులై 4 (వార్త):** తెల్లదొరల పాలిట సింహ స్వప్నం అల్లూరి సీతారామరాజు అని బూర్గం సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదిన రామారావుతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వాళ్లను గడగడ లాడించిన నాయకుడు అల్లూరి సీతారామరాజుని అని చెప్పారు.కార్యక్రమంలో చల్లా శాంతారావు, పిలక చినబాబు, పైలా రామారావు, మద్దిల, భాస్కరరావు, దుబ్బా రామయ్య, మగ్రిపాటి పూర్ణ, బొడ్డ కిరణ్, బొట్ట శ్రీరాములు, చల్లా శాంతారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ‘పార్లమెంటులో అల్లూరి విగ్రహం ఏర్పాటు చేయాలి’

**సారవకోట/జలుమురు, జులై4(వార్త):** సారవకోటలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని సారవకోటలో ఘనంగా నిర్వహించారు. గురువారం అల్లూరి విగ్రహానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి, ఎంపీపీ కూర్మినాయుడు, తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. కార్యక్రమంలో ఆంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయంలో

**పాతపట్నం/కొత్తూరు, జులై 4 (వార్త):** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమాన్ని పాతపట్నంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాతపట్నం మండల అధ్యక్షుడు పైల బాబ్జి మాట్లాడుతూ విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం పోరాడారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అల్లూరి పోరాట ఫలితమే ఆదివాసులకు దక్కిన గౌరవం



**పలాస, జులై 4 (వార్త):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాట ఫలితమే ఆదివాసులకు దక్కిన గౌరవం అని దానగోరా పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు సపర జగన్ నాయకులు అన్నారు. దానగొరా స్కూల్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి అని తెలిపారు. సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అల్లూరిదని అన్నారు. మన్యంలో ఆదివాసుల పైన తెల్లవారు చేస్తున్న అరాచకాలు, దోపిడీలపైన అన్యాయంపై ఆదివాసీల్లో చైతన్యం నింపి సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని బ్రిటిష్ వారిపై దండయాత్ర చేశారన్నారు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, వంటి సాహస వీరులు 150 మందికి తయారు చేసి పోరాటం చేశారన్నారు. స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. అల్లూరి విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయాలని కోరారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం






## అంతర్జాతీయ జర్నలిస్టుతో సత్యం ప్రసాద్

**శ్రీకాకుళం టౌన్, జులై 4 (వార్త):** అంతర్జాతీయ జర్నలిస్టు డేవిడ్ ఫెలన్ గురువారం శ్రీకాకుళం జిల్లాకు వచ్చారు. ఆయన యుకే, యూఎస్, ఐర్లండ్‌లో జర్నలిస్టుగా పనిచేశారు. నెల్సన్ మండేలా, బిల్ క్లింటన్ లాంటి దేశాధినేతలు, ప్రముఖులను ఇంటర్వ్యూ చేసిన ఘనుడు. ఆయన శ్రీకాకుళం వచ్చిన సందర్భంగా సత్యం పత్రిక అధినేత ప్రసాద్‌ను కలిశారు. జిల్లాలోని పరిస్థితులపై సత్యం ప్రసాద్‌తో డేవిడ్ ఫెలన్ కొద్ది సేపు చర్చించారు.

# శిథిలావస్థలో అగ్నిమాపక కేంద్రం

*** నేలకూలేందుకు సిద్ధంగా ఉన్న భవనం * బిక్కు బిక్కు మంటూ సిబ్బంది విధులు**

*** నూతన భవనం మంజూరు చేయాలని కోరిన ఆశాఖ అధికారులు**





**పాలకొండ, జులై 4 (వార్త):** ఎప్పుడు ఏ ప్రమాదం సంభవించిన తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న అగ్నిమాపక శాఖకు నిలువనీడ కరువైంది. శిథిల భవనంలో బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. పాలకొండ, వీరఘట్టం, సీతంపేట మండలాలు పరిధిలో అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే వెళ్లి ప్రమాదాలు నివారిస్తున్నారు. అలాంటి వీరికి రక్షణ లేకుండా పోయింది. వర్షం పడితే చాలు భవనం పూర్తిగా కారిపోతోంది. భవనం శ్లాబ్ పెచ్చులూడిపోయాయి. ఏ క్షణం కూలిపోతుందోనని భయం భయం నడుమ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనం విషయమై అగ్నిమాపక శాఖాధికారి సర్వేశ్వరరావు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. పాలకొండ అగ్నిమాపక కేంద్రానికి శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## తోటవాడలో ఎరువుల పంపిణీ

**బూర్జ, జులై 4 (వార్త):** తోటవాడ పంచాయతీలో రాజుపేట, తోటవాడ గ్రామాల్లో, తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్ గురువారం ఖరీఫ్ సీజన్‌కి అవసరమైన ఎరువులను రైతులకు అంద చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని ఇందులో భాగంగానే సుఖీభవ పేరుతో వ్యవసాయ ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పెట్టుబడుల కోసం 20 వేల రూపాయలు అర్హులైన ప్రతి రైతుకు వారి ఖాతాలో నేరుగా జమ చేయనున్నారని ఇచ్చారు. రైతులందరికీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వంటివి నాణ్యమైనవి అందిస్తున్నారన్నారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ గేదెల ప్రసాదరావు, టిడిపి నాయకులు సిపాన ధనంజయరావ్, వ్యవసాయ శాఖ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం నిర్మాణానికి భూమి పూజ

**సంతబొమ్మాళి, జులై 4 (వార్త):** మరువాడ పంచాయతీ చిన్న మరువాడ గ్రామ సాగర తీరంలో క్రీడ మైదానం నిర్మాణానికి సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు భూమి పూజ చేశారు. మైదానానికి నూకాలమ్మ తల్లి మైదానం పేరుతో ఆట స్థలం ఏర్పాటు చేశారు. అనంతరం మరువాడ పంచాయతీ పరిధిలో సర్పంచ్ ప్రతినిధి దాసురాజు ఆధ్వర్యంలో సచివాలయ ఏహెచ్ఏ వెంకట్రావు 350 పశువులకు టీకాలు వేశారు. వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు ప్రబలకుండా రక్షణకు టీకాలు వేసినట్లు వెంకట్రావు తెలిపారు. మరువాడ పంచాయతీలో దాసురాజు ప్రభుత్వ ఆదేశాల మేరకు చెత్తబుట్టలు పంపిణీ చేశారు.

## నారా లోకేష్‌ను కలిసిన పాండురంగ

**వీరఘట్టం, జులై 4 (వార్త):** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుని ఉండవల్లి నివాసంలో బుధవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోదరుడు, తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ నిమ్మక పాండు రంగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయన అభ్యర్థించారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ

**వీరఘట్టం, జులై 4 (వార్త):** వీరఘట్టం రెగ్యులర్ పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో గురువారం డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనంద రావు, రెగ్యులర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దన్నాన నారా యణరావు, ఉపాధ్యాయులు రాంబాబు, ఈశ్వరి, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**పలాస, జులై 4 (వార్త):** పలాస ఆర్డీవో కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలాస ఆర్డీవో భరత్ నాయక్, ఆర్డీవో కార్యాలయం ఎఓ జె సూర్య నారాయణ, పైల వెంకటేశ్వరరావు, కరుణ, సంతోష్ పాల్గొన్నారు. పలాస తహశీల్దార్ కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ ఎస్ వి ఎస్ నాయుడు, డిటి లక్ష్మి నారాయణ, ఆర్ఐ నిరంజన్, రాజేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గొడవలు సృష్టికే వైసీపీ కుట్రలు

*** మున్సిపల్ చైర్మన్‌పై దాడి అవాస్తవం * ఇతరులు దాడి చేయకుండా అడ్డుకున్నాను * టీడీపీ పట్టణ కార్యదర్శి నవీన్‌కుమార్**

**పలాస, జులై 4 (వార్త):** గత రెండు రోజులుగా మున్సిపల్ చైర్మన్‌పై దాడి జరిగిందంటూ వస్తున్న కథనాలు అవాస్తవమని, గొడవలు సృష్టించేందుకే వైసీపీ కుట్రలు పన్నుతోందని టీడీపీ పలాస కాశీబుగ్గ పట్టణ కార్యదర్శి సప్ప నవీన్‌కుమార్ అన్నారు. పురుషోత్తపురంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 1న ఎన్టీఆర్ భరోసా పేరిట ప్రభుత్వం పింఛన్ల పంపిణీ చేసిందన్నారు. 24వ వార్డులో 155 పింఛన్లుండగా, 16 పింఛన్లను మాత్రమే సచివాలయ సిబ్బంది పంపిణీ చేయలేకపోయారని చెప్పారు. ఇంతలో సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మరో రోజు గడువున్నప్పటికీ తమ ఇంటి వద్దకు మున్సిపల్ చైర్మన్ చేరుకుని తనను, సచివాలయ సిబ్బందిని సభ్యసమాజం తలదించుకునే విధంగా దుర్భాషలాడుతూ విరుచుకుపడ్డారని ఆరోపించారు. ఇంతలో గత ప్రభుత్వ హయాంలో నిర్దాక్షిణ్యంగా నిబంధనలను తుంగలో తొక్కి పలువురి సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘటనలకు సంబంధించిన బాధితులంతా ఒక్కసారిగా అక్కడకు చేరుకున్నారని వివరించారు. వారు ఆగ్రహావేశాలతో రావడాన్ని గమనించిన తాను వారి దాడి నుంచి చైర్మన్‌ను, అతని సోదరుడ్ని రక్షించేందుకు తాపత్రయపడ్డానే తప్ప ఆయనపై దాడి చేయలేదన్నారు. తిరునగరి కురత్తళ్వార్ స్వామీజీ పింఛను నిలుపుదల చేశామని తప్పుడు ప్రచారం చేశారన్నారు. పురుషోత్తపురానికి చెందిన పలువురు మహిళలు మాట్లాడుతూ పురపాలక సంఘ ఎన్నికల్లో ఈ వార్డు నుంచి చైర్మన్ సతీమణి పోటీ చేసి ఓడిపోయిన నేపథ్యంలో ఆయన కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. అన్యాయంగా ఎంతోమందివి పింఛన్లు, చేయూతలు తీయించేశారని, ఇదేమిటని గతంలో ప్రశ్నించినపుడు వ్యంగ్యంగా సమాధానాలిచ్చారన్నారు. రాష్ట్ర బ్రాహ్మణసాధికార కమిటీ సభ్యుడు ధర్మపురి అనిల్‌శర్మ మాట్లాడుతూ తనకు ఎటువంటి పథకాలు అందకుండా వైసీపీ నాయకులు గతంలో అడ్డుకున్నారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు దడియాల నరసింహ, కొరికాన వైకుంఠరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్టీసీ బస్సు ప్రారంభం

**పాలకొండ, జులై 4 (వార్త):** పాలకొండ డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో పాలకొండ శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ నూతన బస్సును ప్రారంభించారు. ముందుగా డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే జయకృష్ణ ను సాధారంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే చేతులమీదుగా జెండాను ఊపి ఆరంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వివిధ సమస్యల పట్ల శాసనసభ్యులను కలిసి సమస్యలు తెలియపరిచి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ తో పాటు సీఐ, డిపో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.







## ఓంకార్ మృతి ఉద్దాన ప్రాంతానికి తీరని లోటు

**పలాస, జులై 4 (వార్త):** ఓంకార్ మాస్టర్ మృతి ఉద్దాన ప్రాంతానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. పలాస మండలం నీలావతి గ్రామంలో గ్రంథాలయం ఆవరణలో ఉద్దాన ప్రాంత విద్యా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో గురువారం బత్తిన ఓంకార్ మాస్టర్ సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఓంకార్ మాస్టర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఓంకార్ మాస్టర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఉద్దాన ప్రాంత సమస్యలను తన సమస్యలుగా బావించి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుడుగా వృత్తిలో పని చేస్తూ ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఉద్దాన ప్రాంత విద్యా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు బొమ్మాళి శివ, ప్రధాన కార్యదర్శి గొరకల లోకేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు కుత్తుం ప్రకాశరావు, కాశీబుగ్గ ప్రముఖ వైద్యుడు తెప్పల ఆనందరావు, లక్ష్మి ప్రసన్న, ఎపి జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పోతనపల్లి గీతమ్మ, బోనెల గోపాల్, పుచ్చ దుర్యోధన, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, తాండ్ర ప్రకాష్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ప్రజా కవులు నిశితాసి వంకల రాజారావు, కుత్తుం వినోద్ కుమార్, పిడిఎఫ్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్ కుమార్, యువివి పూర్వ అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు, కుత్తుం సుధాకర్, బొడ్డు సుధాకర్, దుమ్ము శంకర్, శశిధర్ వర్మ, తెప్పల వాసు, పాలిన కృష్ణారావు, యుటిఎఫ్ అధ్యక్షుడు కంచరాన రమేష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల రామారావు, బొడ్డపాడు సర్పంచ్ తామడ మదన్, బొడ్డు వాసుదేవరావు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు



**ఇచ్ఛాపురం, జులై 4 (వార్త):** మండలంలో కౌలు రైతుల గుర్తింపు కార్డు జారీ చేయుటకు అవగాహన సదస్సు లను పది రోజుల పాటు ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని వ్యవసాయ శాఖ అధికారి టి. భార్గవి అన్నారు. గురువారం తేలుకుంచి, బిర్లంగి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి భార్గవి మాట్లాడుతూ ఖరీఫ్, రబీ పంట కాలానికి సంబంధించి పొలం కౌలుకు సాగు చేసే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా రెవెన్యూ శాఖ జారీ చేసే కౌలు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి




**ఇచ్ఛాపురం, జులై 4 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో గురువారం నేను బడికి పోతా అనే కార్యక్రమం జడ్.పి.హెచ్.ఎస్ ఈదుపురం ఒడియా కంద్రవార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి బడి ఈడు పిల్లలు పనిలో కాకుండా బడిలోనే ఉండాలి అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం భాస్కరపాడి, సురేష్ పాడి. ఉపాధ్యాయ సిబ్బంది ఎస్ఎంసి చైర్మన్ గౌరోహరి బెహరా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు నివాళి

**సంతబొమ్మాళి, జులై 4(వార్త):** మండలంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమా సుందరి ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో, నౌపడ సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయాల్లో అల్లూరికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు రామకృష్ణ, రూపవతి ఉన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎడ్‌సెట్ ఫలితాల్లో రాధ ప్రతిభ

**ఇచ్ఛాపురం, జులై 4 (వార్త):** ఇటీవలి విడుదలైన ఎడ్ సెట్ ఫలితాల్లో స్వర్ణ భారతి కాలేజీ డిగ్రీ విద్యార్థిని పైల రాధ గణితంలో 221వ ర్యాంక్ సాధించారు. డిగ్రీ ఎంపిసి గ్రూపులో 8.7 గ్రేడ్ పాయింట్లు సాధించారు. ఆమెను స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాసు రెడ్డి, నీలిమ రెడ్డి, రాము రెడ్డి, ప్రిన్సిపాల్ సందీప్, జయప్రకాష్ తదితరులు అభినందించారు.

# అన్నా.. అచ్చెన్నా..
# టెక్కలి ఆసుపత్రిపై దృష్టి పెట్టన్నా..



**టెక్కలి, జూలై 4 (వార్త):** పేరుకే జిల్లా ఆసుపత్రి.. ఇక్కడ రోగులకు సరైన సేవలు అందవు. చిరిగిపోయిన బెడ్లు.. కనీసం బెడ్ షీట్లు లేని మంచాలు.. పనిచేయని ఫ్యానులు.. ఆస్పత్రిలో దర్శనమిస్తాయి.. ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల కనీస మానవత్వాన్ని కొందరు వైద్యులు, సిబ్బంది గాని చూపడం లేదు. కటిక నేలపైనే పడి రోగులు బాధతో కొట్టుకుంటున్నా కనీసం పట్టించుకునే నాథుడే లేదు. ఇటీవల పాముకాటు అని చెప్పి ఆసుపత్రి తీసుకెళ్తే ముళ్లు గుచ్చుకుందంటూ నిర్లక్ష్యం చేసి ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన ఈ ఆస్పత్రిలో జరిగింది. పాముకాటుకు ముల్లుకు తేడా తెలియని వైద్యులు నా కడుపు కోత కారణమంటూ ఆ తల్లిదండ్రులు ఫ్లెక్సీలు వేసి ఆసుపత్రి పరువును నడివీధిలో వేశారు.. కేంద్ర, రాష్ట్ర మంత్రుల సొంత నియోజకవర్గమైన టెక్కలి జిల్లా ఆసుపత్రిలో అంతులేని నిర్లక్ష్యం నెలకొంది. ఇందుకు ఉదాహరణగా గురువారం ఈ జిల్లా ఆస్పత్రిలో జరిగిన సంఘటనే నిదర్శనమని చెప్పవచ్చు. బుధవారం సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామానికి చెందిన ఒక యువకుడి తలకు గాయం కావడంతో ఆసుపత్రికి వెళ్తే ప్రథమ చికిత్స చేసి గురువారం ఉదయమే స్కానింగ్ రావాలని పంపించారు. అయితే సదరు వ్యక్తి ఉదయానికే ఆసుపత్రికి చేరుకున్నారు, అయితే స్కానింగ్ సిబ్బందిని సంప్రదిస్తే ప్రస్తుతం పవర్ లేదని 12 గంటల తర్వాత స్కానింగ్ చేస్తామని వెయిట్ చేయాలంటూ చెప్పారు. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న యువకుడిని కనీసం పట్టించుకునే వారు లేకపోయారు. దీంతో నేలపైన ఆ బాధను తట్టుకోలేక పడుకుండిపోయాడు. సుమారు రెండున్నర గంటలు కావస్తున్న స్కానింగ్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో కొందరు వ్యక్తులు మీడియా దృష్టికి తీసుకువెళ్లారు. మీడియా ప్రతినిధులు ఆసుపత్రికి చేరి స్కానింగ్ సిబ్బందిని నిలదీయడంతో ఆ వ్యక్తికి హుటాహుటిన స్కానింగ్ చేశారు అప్పటికే బాధితుడు పరిస్థితి విషమంగా ఉండటంతో అంబులెన్స్ ఏర్పాటు చేసి శ్రీకాకుళం పంపించే ఏర్పాటు చేశారు. మరికొద్ది గంటలు లేట్ అయితే ప్రాణానికే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని తెలుస్తోంది

### స్కానింగ్ సిబ్బందిపై తీవ్ర విమర్శలు

జిల్లా ఆస్పత్రిలో స్కానింగ్ సిబ్బంది వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి కొందరు డాక్టర్లు ప్రైవేట్ గా క్లినికల్ నడుపుతున్న వారు రాసిచ్చిన వారికి మాత్రమే త్వరితగతిన స్కానింగ్ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినబడుతున్నాయి అంతేకాకుండా ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం ఉన్నప్పటికీ ఉదయం పూట పవర్ లేదని స్కానింగ్ చేయకుండా రోగుల్ని ఇబ్బంది పెట్టడం దారుణం. ఎవరైనా ఏమైనా అడిగితే స్కానింగ్ పరికరంలో సాంకేతిక లోపం వచ్చిందని మెలికలు వేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కానింగ్ సిబ్బందిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని సేవలు అందించేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### పేరుకే జిల్లా ఆసుపత్రి..

జిల్లా ఆసుపత్రిలో బెడ్లు కూడా సక్రమంగా లేకపోవడం బాధాకరం. బెడ్ షీట్ మార్చాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ ఖాతరు చేసే నాథుడే లేదు. అంతేకాకుండా చిన్నపిల్లలు ప్రసూతి వార్డులో అత్యంత శుభ్రంగా



ఉంచవలసినప్పటికీ బెడ్ షీట్లు కూడా లేని పరిస్థితి ఉండడం బాధాకరం. దీంతో రోగిలే తమ బెడ్ షీట్లు తెచ్చుకొని మార్చుకుంటున్నారని పలువురు తెలిపారు. మరి కొంతమంది రోగులు బెడ్ షీట్లు లేకుండా ఖాళీ పరుపులు పైనే పడుకుంటున్నారు అలాగే ఆసుపత్రిలో సగానికి పైగా ఫ్యాన్లు కూడా పనిచేయడం లేదు ఎండాకాలం కావడం ప్రసూతి పిల్లలు వార్డులో గాలి రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిశుభ్రతకు మారుపేరుగా నిలవలసిన ఆసుపత్రిలో ఖాళీ మద్యం సీస బాటిల్స్ దర్శనం ఇవ్వడం ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి ఉదాహరణగా చెప్పవచ్చు.

### కేంద్ర, రాష్ట్ర మంత్రుల ఇలాఖాలోనే..

2014లో అప్పుడు రాష్ట్ర మంత్రిగా పనిచేసిన కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి ఆసుపత్రిలో వైద్య సేవలు పరంగా ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఆయన ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేసి గైరాజరైన డాక్టర్ పైన చర్యలు తీసుకునేవారు. ఆస్పత్రిలో సేవలపై నిత్యం సమీక్ష జరిపి చర్యలు చేపట్టేవారు. అప్పట్లో రోగులకు సక్రమంగా వైద్యం అందేది. ప్రస్తుతం ఇంకా అదే పరిస్థితులు వచ్చేలా చూడాలని, ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సక్రమంగా పనిచేసేలా, రోగులకు వైద్యం అందేలా చూడాలని, వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



# వసతి గృహమా..
# మురికి కూపమా!



(మొదటిపేజీ తరువాయి)

జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ హాస్టల్‌పై కన్నెత్తి చూడకపోవడంతో సంక్షేమాధికారులు, సిబ్బంది ఆడింది ఆట.. పాడింది పాటగా మారింది. ఈ వసతి గృహంలో ప్రస్తుతం 50 మంది విద్యార్థినులు ఉంటున్నారు. పేద విద్యార్థినులు కావడంతో ఇంటికి వెళ్లలేక, బయట అద్దెకు ఉండలేక, చదువుకోవాలన్న తపనతో ఇక్కడే అవస్థలు పడుతూ హాస్టల్‌లో భారంగా కాలం గడుపుతున్నారు. హాస్టల్ ఆవరణ చుట్టూ మురుగునీరు నిల్వ ఉండడంతో కంపుకొడుతోంది. పాడుబడిన బావి నుంచే వంటకు నీటిని వాడుతున్నారు. స్నానాలకు అవేనీటిని ఉపయోగిస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు సైతం విద్యార్థినులతో సహజీవనం చేస్తున్నాయి. వర్షాకాలంలో విద్యార్థినుల అవస్థలు వర్ణనాతీతం. గ్రామ శివారున ఈ వసతి గృహం ఉండడంతో బాలికలకు రక్షణ లేకుండా పోయింది. ఆ హాస్టల్‌లో సిబ్బంది స్థానికులు కావడంతో నచ్చినపుడు వస్తారు. వారికి బదులుగా ఇతరులను ఇక్కడ విధుల్లో పెట్టారు. ఇక్కడి నీరు బాగోలేకపోవడంతో విద్యార్థినులు చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. విద్యార్థిలను హాస్టల్ అధికారులు సరైన బెడ్స్ సమకూర్చలేదు. సరికదా దుప్పట్లు కూడా సరైనవి లేవు. ఈ హాస్టల్‌లో మెనూ పాటించిన దాఖలాలు లేవన్న విమర్శలు ఉన్నాయి. ఉడకని అన్నం, చాలి చాలని కూరలతో భారంగా



విద్యార్థినులు కాలం గడుపుతున్నారు. ఎవరైనా ఇదేంటని అడిగితే ఇంటికి పంపించేస్తామని సిబ్బంది భయపెడుతుండడంతో విద్యార్థినులు సైలెంట్ అవుతున్నారు. ఈ హాస్టల్‌లో సమస్యలను కొందరు విద్యార్థినులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్నప్పటికీ ఆ తర్వాత జరిగే పరిణామాలు ఎలా





ఉంటాయో అన్న భయంతో వెనుకడుగు వేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ హాస్టల్‌పై ఓ కన్నెయ్యాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గురుకుల విద్యార్థులకు అస్వస్థత

**శ్రీకాకుళం క్రైం, జులై 4 (వార్త):** ఎచ్చెర్ల మండలం తోటపాలెంలోని దుప్పలవల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలోని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రెండు రోజుల నుంచి పలువురు కడుపునొప్పితో ఇబ్బంది పడుతున్నారు. గురుకులంలో సుమారు 600 మందికిపైగా చదువుకుంటున్నారు. బుధవారం అయిదుగురు అస్వస్థతకు గురి కావటంతో ఉపాధ్యాయులు వైద్యులకు సమాచారమిచ్చారు. వారు పరీక్షించి స్కానింగ్ కోసం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి పంపారు. పరీక్షల అనంతరం విద్యార్థులు ఎలాంటి అనారోగ్య సమస్య లేదని గుర్తించి తిరిగి పాఠశాలకు పంపించారు. గురువారం మరో అయిదుగురు కడుపునొప్పితో బాధపడుతుండటంతో వారిలో ముగ్గురిని ఆసుపత్రికి పంపించి పరీక్షలు నిర్వహించారు. ఇద్దరికి పాఠశాలలోనే చికిత్స అందించారు. ప్రస్తుతం కడుపునొప్పితో ఇబ్బంది పడుతున్నవారు క్షేమంగానే ఉన్నారని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రధానాచార్యులు బోర చిట్టిరాజు తెలిపారు. నాలుగు రోజుల కిందట ముగ్గురు విద్యార్థులకు తీవ్రమైన కడుపునొప్పి రావటంతో సర్వజనాసుపత్రికి తీసుకెళ్లగా.. వైద్య పరీక్షల్లో వారికి అపెండిసైటిస్‌గా గుర్తించారని, శస్త్రచికిత్స చేసి ఇంటికి పంపించినట్లు చెప్పారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవటంతో సాయంత్రం పూట విద్యార్థులు బయటకు వెళ్లి సమీపంలోని జంక్ ఫుడ్స్ తింటున్నారని పలువురు తెలిపారు. డీఎంహెచ్‌వో మీనాక్షి, పొన్నాడ పీహెచ్‌సీ వైద్యులు ఎన్.శేషగిరిరావు, పి.సౌమ్యశ్రీ గురువారం పాఠశాలను సందర్శించి వసతి గృహాన్ని పరిశీలించారు. ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎఫ్‌వో జగన్నాథం, సూపరింటెండెంట్ డేవిడ్, పీహెచ్‌ఎన్ సుధ, తదితరులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413